# నిఖార్సైన పద్యం

పిల్లల అరుపులు వినిపిస్తున్నాయి

మళ్లల్లో ఎగిరే పక్షులు

మెరవని రావి ఆకు వుందా?

పరికంకుల యవ్వనం వాలిపోతుంది.

ఎంగిలి చేయని నీరు

వణుకుతు పారే వాగు

తంగెడు పూవులు పూచాయి

మిణుగురు పురుగులు చలిలో!

వికారంగా పాకుతుంది

ఏకే వక సర్పం

నిఖార్సైన పద్యం

సుఖాన్నిస్తుందా?

ఊరి పొలిమేరల్లో

దారి తప్పిన తీతువు

ఆకాశాన్ని ఆక్రమించి

కకావికలు చేస్తోంది చీకటిని!

తప్పుకోదు వేగుచుక్క

చిప్పిల్లే కాంతులతో

నిప్పు కణికెలా–

ఎప్పుడొస్తాడు సూర్యుడు?

08.12.94